

ట్రాన్స్‌ఫార్మర్‌పైకి దూసుకెళ్లిన కారు

● తప్పిన ప్రమాదం

బంజారాహిల్స్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): అందరూ విదేశాల్లో ఉంటున్నారు.. వివాహ వేడుకకు హాజరయ్యేందుకు వచ్చి పబ్‌లో మద్యం తాగారు. ఇక్కడితో ఆగితే సరిపోయేది. మద్యం మత్తులో ఖరీదైన కారును నిర్లక్ష్యంగా నడపడం వల్ల వాహనం అదుపుతప్పి ట్రాన్స్‌ఫార్మర్ పైకి దూసుకెళ్లింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమెరికా, జర్మన్ దేశాల్లో నివాసముండే వెంకటేష్ అవినాశ్, మాక్స్ మిలన్, ప్రీతంతోపాటు మరో యువతి(24) స్నేహితులు. వీరంతా కలిసి ఓ వివాహానికి హాజరయ్యేందుకు నగరానికి వచ్చారు. మాదాపూర్‌లోని అవాస హోటల్‌లో 3రోజులు ఉన్నారు. అనంతరం ఈనెల 13న బంజారాహిల్స్ పార్క్ హయత్‌లో గదులు బుక్ చేసుకున్నారు. అదే రోజు సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని కారా పబ్బుకు వెళ్లారు. అర్ధరాత్రి వరకు అక్కడే ఉండి మద్యం తాగారు. అనంతరం మాదాపూర్ నుంచి జూబ్లీహిల్స్ మీదుగా వెళ్తున్న క్రమంలో రోడ్ నంబరు 1/10 మలుపు వద్ద వారు ప్రయాణిస్తున్న కారు ఒక్కసారిగా అదుపుతప్పి శ్రీజువెలర్స్ పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌మీదకు దూసుకెళ్లింది. దీంతో కారులో బెలూన్లు తెరుచుకున్నాయి. విద్యుత్ స్థంబం వంగిపోయింది. ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతిన్నప్పటికీ అదృష్టావశాత్తు ఎవరికి ప్రమాదం జరగలేదు. సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వెంకటేష్, అవినాశ్, యువతి మద్యం తాగినట్టు శ్వాస పరీక్షల్లో తేలింది. వెంకటేష్ కారు నడుపుతున్నట్టు గుర్తించి అతడిపై కేసు నమోదు చేయడంతో పాటు సమయం దాటిన తరువాత కూడా వ్యాపారం నిర్వహిస్తున్న కారా పబ్ నిర్వాహకులపై కూడా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మితిమీరిన వేగం.. అతిగా శబ్దం..

● కారు నడుపుతున్న మైనర్‌ను పట్టుకున్న పోలీసులు

బంజారాహిల్స్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): పెద్ద శబ్దాలు చేస్తూ మితిమీరిన వేగంతో ఖరీదైన కారులో వెళ్తున్న ఓ మైనర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. మంగళవారం రాత్రి పోషే(టీఎన్7 సీడీ9292) జీటీ3 కారు పెద్ద శబ్దాలు చేస్తూ అతివేగంతో బంజారాహిల్స్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపు వెళ్తుండగా జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీసులు కారును ఆపారు. కారులో పరిశీలించగా మైనరు కారు నడుపుతన్నట్టు పోలీసులు గుర్తించి జూబ్లీహిల్స్ శాంతిభద్రతల విభాగ పోలీసులకు అప్పగించారు. జూబ్లీహిల్స్ పోలీసులు కారును అదుపులోకి తీసుకున్నారు. కారు చెన్నైలోని టీ నగర్‌కు చెందిన నిర్మల కృష్ణన్ పేరుతో ఉన్నట్టు గుర్తించారు. మైనరును అదుపులోకి తీసుకొని మోటారు వాహన చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపారు.

విహారయాత్రలో విషాదం

● కారు గేట్‌వాల్‌ను ఢీకొని ఇద్దరు మృతి

పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): విహార యాత్ర వారి కుటుంబాలలో విషాదాన్ని మిగిల్చింది. ఎంతో ఆనందంతో బయలుదేరగా, వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందారు. బుధవారం నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలంలో ఈ ఘటన జరిగింది. గుడిపల్లి ఎస్‌ఐ నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌లోని యాకత్‌పుర ప్రాంతానికి చెందిన మహమ్మద్ అజహర్(32), అతడి స్నేహితులు సమీరాబేగం(25), జహీర్, మధియతో కలిసి నాగార్జునసాగర్‌కు విహార యాత్రకు హైదరాబాద్ నుంచి కారులో ఉదయం బయలుదేరారు. మధ్యాహ్నం నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలం ఘనపురం స్టేజీ శివారు కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారిలోని ఏఎమ్మార్పీ ప్రధానకాల్వ వద్దకు రాగానే కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న హెచ్‌ఎండబ్ల్యూఎస్ గేట్‌వాల్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ముందు కూర్చున్న అజహర్, సమీరాబేగం అక్కడికక్కడే మృతిచెందారు. వెనుక సీటులో ఉన్న జహీర్, మధియలకు తీవ్రగాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం వారిని అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించారు. ఇద్దరి మృతదేహాలను దేవరకొండ మార్చురీకి తరలించారు. జహీర్ సోదరుడు ఫారీద్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని విద్యార్థిని మృతి



మృతి చెందిన శిరీష

బంజారాహిల్స్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): పరీక్షలు పూర్తయ్యాయి.. సరదాగా చిన్నమ్మ ఇంటికి వెళ్దామని బయలు దేరిన కొద్ది సేపటికే మృత్యువు కబళించింది. రెహ్మత్‌నగర్‌లో నివాసముండే గురువయ్య కొబ్బరికాయల వ్యాపారి. అతడికి ఇద్దరు పిల్లలు కాగా పెద్ద అమ్మాయి శిరీష(15) కృష్ణానగర్‌లోని సాయిరాం పాఠశాలలో తొమ్మిదో తరగతి పూర్తి చేసుకొని పదో తరగతికి వెళ్లింది. శిరీష చిన్నమ్మ కల్యాణి ఫిలింనగర్‌లో నివాసముంటోంది. పరీక్షలు పూర్తవ్వడంతో శిరీష చిన్నమ్మ అయిన కల్యాణి ఇంటికి వెళ్లడానికి నిర్ణయించుకుంది. కల్యాణి కుమారుడికి ఫోన్ చేసి తనను తీసుకెళ్లాల్సిందిగా కోరింది. మైనర్ అయిన కల్యాణి కుమారుడు తన తండ్రి ద్విచక్రవాహనం తీసుకొని రెహ్మత్‌నగర్‌కు వచ్చాడు. శిరీషను వాహనంపై ఎక్కించుకొని యూసుఫ్‌గూడ మెట్రో స్టేషన్ దాటాక మెట్రో పిల్లర్ నంబరు 1539 వద్ద ఆర్టీసీ బస్సును దాటే క్రమంలో మరో ద్విచక్రవాహనాన్ని తప్పిస్తూ బస్సు వెనుక భాగంలో వాహనం బలంగా తగిలి వాహనం కింద పడిపోయింది. దీంతో శిరీష తలకు తీవ్ర గాయం కావడంతో రక్తస్రావమై అక్కడికక్కమే మృతి చెందింది. స్థానికులు 108కు, 100కు సమాచారం ఇచ్చారు. 108 సిబ్బంది అక్కడికి చేరుకొని ఆమెను పరీక్షించి మృతిచెందినట్టు నిర్ధారించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మైనర్ వాహనం నడపడంతో మోటారు వాహన చట్టం కింద కేసు నమోదు చేయనున్నట్టు జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రౌడీషీటర్ అరెస్ట్



అబిద్

జీడిమెట్ల, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, రెవెన్యూ అధికారులపై దాడులకు పాల్పడుతూ, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న రౌడీషీటర్, భూకబ్జాదారుడు షేక్ అబిద్‌ను జగద్గిరిగుట్ట పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. జగద్గిరిగుట్ట సీఐ క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. షేక్ అబిద్(35) గతంలో షాపూర్‌నగర్ మార్కెట్‌లో కూరగాయలు అమ్ముకుని జీవించేవాడు. కొన్నేళ్లుగా గాజులరామారం ప్రాంతంలోని 329బై 1,342 సర్వే నంబర్‌లలోని ప్రభుత్వ భూమిని పేదలకు విక్రయించి కోట్ల రూపాయలు సంపాదించాడు. ఇటీవల రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిలో నిర్మాణాలను తొలగించడంతో అబిద్ ద్వారా మోసపోయిన బాధితులు జగద్గిరిగుట్ట పోలీసులను ఆశ్రయించి కేసులు పెట్టారు. తమకు న్యాయం చేయాలని, తమ నుంచి తీసుకున్న లక్షల రూపాయలు తిరిగి ఇవ్వమంటే చంపేస్తామని బెదిరిస్తుడని పేర్కొన్నారు. 58, 59జీఓల కింద రెగ్యులర్ చేయిస్తానని పెద్దఎత్తున డబ్బులు తీసుకుని ప్రజలను మోసం చేసినట్టు పోలీసులు గుర్తించారు. అతడిపై ఇప్పటికే 16 కేసులునమోదు అయ్యాయి. దీంతో అబిద్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు సీఐ పేర్కొన్నారు.

మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి జైలు



పి.పరుశ్‌రామ్

బౌద్ధనగర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి రెండురోజులు జైలుశిక్ష పడిన సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై జ్ఞానేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం మెట్టుగూడకు చెందిన పి.పరుశ్‌రామ్(34) మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించటంతో స్థానిక మహిళలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు పరుశ్‌రామ్‌పై ఈ-పెట్టి కేసును నమోదు చేసి సాక్ష్యాధారాలతో సహా సికింద్రాబాద్ పదిహేనవ స్పెషల్ మెట్రోపాలిటన్ జడ్జి రవిశంకర్ ముందు హాజరు పరిచారు. నిందితుడికి రెండురోజులు జైలుశిక్ష విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారు. కోర్టు ఆదేశాల మేరకు నిందితుడిని చంచల్‌గూడ జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.



అమీర్‌పేట నుంచి దానం నాగేందర్ నామినేషన్‌కు భారీగా తరలివెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు



ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్ నామినేషన్‌కు వెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు



ఎర్రగడ్డ నుంచి దానం నాగేందర్ నామినేషన్‌కు తరలి వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

దానం నామినేషన్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

అమీర్‌పేట, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ నామినేషన్‌కు సనత్‌నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి కోట నీలిమ ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుమారు 800 మంది నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

● **ఖైరతాబాద్:** ఖైరతాబాద్ మహంకాళి దేవాలయం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ నామినేషన్‌కు బుధవారం టీపీసీసీ కార్యదర్శి మధుకర్‌యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున ర్యాలీ వెళ్లారు. నాయకులు అశోక్, మనోజ్ జైస్వాల్, సురేష్, రాజేందర్, కమ్మరి వెంకట్, రాజ్‌కిరణ్, రామ్మోహన్ పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకుడు మహేందర్ బాబు ఆధ్వర్యంలో ఖైరతాబాద్ నుంచి సికింద్రాబాద్ వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు.

● **ఎర్రగడ్డ:** సికింద్రాబాద్ పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని ఆ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి, ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షుడు దూడల రవి గౌడ్ అన్నారు. ఎర్రగడ్డ నుంచి దానం నాగేందర్ నామినేషన్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ మొహసిన్ ఖురేషి, ఎర్ర కృష్ణ కుమార్, చిన్న, లహరి గాంధీ, దూడల మధుగౌడ్, రమేష్ నాయక్, నరేందర్, యాకమ్మ, దీపక్, వెంకటేష్, కాజా పాల్గొన్నారు.

● **సనత్‌నగర్:** సనత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు నరేష్ ఆధ్వర్యంలో దానం నాగేందర్ నామినేషన్‌కు మద్దతుగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఇమ్రాన్, సీనియర్ నాయకులు ఇవాన్, అజ్జుర షాబాజ్, వేణుగౌడ్, బషీర్, శ్రీకాంత్, సబిత, సోఫియ, లక్ష్మీ, అద్దు, హమీద్ పాల్గొన్నారు.

● **బోరబండ:** బోరబండ నుంచి మాజీ మేయర్, కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు దానం నాగేందర్ నామినేషన్‌కు ర్యాలీగా తరలి వెళ్లారు. సికింద్రాబాదులో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని బాబా ఫసియుద్దీన్ ధీమా వ్యక్తం చేశారు.



దానం నాగేందర్ నామినేషన్‌కు తరలివెళ్తున్న కాంగ్రెస్ నాయకులు భవానీశంకర్, అద్దు, ఎలిషా, అథిక్, షఫీ

- బంజారాహిల్స్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి



సనత్‌నగర్ నుంచి దానం నామినేషన్‌కు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు



బోరబండ నుంచి దానం నాగేందర్ నామినేషన్‌కు తరలివెళ్తున్న కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



దానం నాగేందర్ నామినేషన్ సందర్భంగా రోడ్ షోలో పాల్గొన్న రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, కార్యకర్తలు

- యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి)

తలసేమియా రహిత తెలంగాణ కోసం కృషి



హోటల్ మారీగోల్డ్‌లో సదస్సులో పాల్గొన్న అతిథులు

అమీర్‌పేట, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): తలసేమియా రహిత తెలంగాణ కోసం నిరంతర వైద్య విద్యను కొనసాగిస్తున్నట్టు తలసేమియా సికిల్‌సెల్ సొసైటీ (టీఎస్‌సీఎస్) హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్ అన్నారు. అమీర్‌పేటలోని హోటల్ మారీగోల్డ్‌లో బుధవారం తలసేమియా రహిత తెలంగాణ, తలసేమియా నివారణ - ఒక అడుగు దూరంలో అనే అంశంపై ఒక రోజు సదస్సును నిర్వహించారు. ఈ నిరంతర వైద్య విద్య (సీఎంఈ) కార్యక్రమానికి ప్యానలిస్టులు, విశిష్ట అతిథులు, వైద్య నిపుణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రకాంత్ మాట్లాడుతూ... తెలంగాణను తలసేమియా రహితంగా మార్చడానికి ప్రఖ్యాత గైనకాలజిస్టులు, ప్రసూతి వైద్యులు చేస్తున్న సమష్టి కృషి మరువలేనిదన్నారు. తలసేమియా వ్యాధి నివారణ కేవలం ఒక్క అడుగు దూరంలో ఉందని వెల్లడించారు. వెయ్యి మైళ్ల ప్రయాణం ఒక్క అడుగుతోనే మొదలవుతుందన్న చైనీస్ సామెతను స్ఫూర్తిగా తీసుకుని, ఈ లక్ష్యం వైపు చేసే ప్రయాణంలో వేసే ప్రతి అడుగు ప్రాముఖ్యతను ఆయన ఎత్తి చూపారు.

పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు సౌకర్యాలు కల్పించాలి



ఉప్పల్‌లో ఎన్నికల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తున్న మేడ్చల్ అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య

ఉప్పల్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని ఉప్పల్ నియోజకవర్గం సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఉప్పల్ సర్కిల్ కార్యాలయానికి వచ్చిన ఆయన సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, ఉప్పల్ తహసీల్దార్ వాణిరెడ్డి, సర్కిల్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ నాగేందర్, కాప్రా సర్కిల్ అధికారులతో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు సౌకర్యాలు కల్పించాలని, పోలింగ్ కేంద్రం ఆవరణలో ఒక ఓటర్ అసిస్టెంట్ బూత్‌ను ఏర్పాటు చేసి అందులో బీఎల్‌ఓలు కూర్చొని వారికి తగిన సహాయ సహకారాలు అందించాలన్నారు. సీసీ కెమెరాలను కూడా బిగించాలని పేర్కొన్నారు.

ఓటర్ స్లిప్పుల పంపిణీ

ఉప్పల్, కాప్రా సర్కిళ్ల పరిధిలో జీహెచ్‌ఎంసీ అధికారులు ఓటర్లకు ఓటర్ స్లిప్పులను ఈనెల 25 నుంచి పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేశారు. ప్రతి ఇంటికి ఓటరు స్లిప్పులు చేరేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గంలో సుమారు ఇక పోస్టల్ బ్యాలెట్ ఓటును వేయాలనుకునే ప్రభుత్వ ఉద్యోగులకు ఒక రోజు క్యాజువల్ లీవ్‌ను ఇవ్వనున్నట్లు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ నేసే కిరణ్‌కుమార్

దేశానికి కాంగ్రెస్ పార్టీ సేవలు అవసరం

పంజాగుట్ట, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): దేశానికి కాంగ్రెస్ పార్టీ సేవలు ఎంతో అవసరమని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని రాహుల్, ప్రియాంకా గాంధీ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ నేసే కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల నాయకులతో కలిసి మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అండగా ఉండే పార్టీకే ఓటు వేయాలని, గతంలో కేసీఆర్ దళితుడిని సీఎం చేస్తానని ఏం చేశాడో అందరికీ తెలుసన్నారు. అనంతరం నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులకు నియామక పత్రం ఆయన అందజేశారు. సమావేశంలో డాక్టర్ ఈబీ స్వామి, మల్లు శివరాం, ఎండీ ఫయాజ్, సర్దార్ ఖాన్, అమీనా, తదితరులు పాల్గొన్నారు.



సికింద్రాబాద్ లోక్‌సభ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ రహ్మత్‌నగర్ శ్రీరామ్‌నగర్ నుంచి రాజీవ్‌గాంధీనగర్ వరకు పాదయాత్ర చేపట్టి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

- యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి)

ఇంటర్ ఫలితాల్లో 'సీఎంఎస్' ప్రభంజనం



హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో కామర్స్ విభాగంలో సీఎంఎస్ జూనియర్ కళాశాల మరోసారి రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించిందని వ్యవస్థాపకులు, ఛైర్మన్ సీఏ చంద్రశేఖర్ తెలిపారు. కాలేజీకి చెందిన సంచిత అనే విద్యార్థిని 500 మార్కులకు గాను 496 సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందని, ద్వితీయ స్థాయి మార్కులు 495 నలుగురు విద్యార్థులు, ఐదుగురు విద్యార్థులు 494 సాధించారని తెలిపారు. మొదటి మూడు స్థానాలను తమ విద్యార్థులే సాధించారని, అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం కామర్స్ విభాగంలో ఎస్. దివ్య వెయ్యి మార్కులకు గాను 987 సాధించారని తెలిపారు. ఈ స్థాయిలో మార్కులు సాధించిన ఘనత సీఎంఎస్ కాలేజీకే సాధ్యమని ఛైర్మన్ హర్షం వ్యక్తం చేశారు.

సంప్రదాయ సంగీతాన్ని కాపాడుకోవాలి



మోహనకృష్ణ, శోభారాజును సన్మానించిన నరసింహప్ప

చిక్కడపల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): సంప్రదాయ సంగీతాన్ని కాపాడుకోవాలని ఆదాయపన్నుల శాఖ విశ్రాంత ఉన్నతాధికారి నరసింహప్ప అన్నారు. మోహనకృష్ణ, శోభారాజు శాస్త్రీయ సంగీతం, లలితసంగీతం ప్రచారానికి తమవంతు కృషి చేస్తున్నారని ప్రశంసించారు. రాగరాగిణి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి త్యాగరాయగానసభలో ప్రముఖ గాయకులు డీవీ మోహనకృష్ణ, శోభారాజుకు ఆత్మీయ సత్కారం చేశారు. నరసింహప్ప మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ కళాకారులు కాలేరని అన్నారు. ప్రముఖ గాయకురాలు హైమావతి భీమన్న అధ్యక్షత వహించిన సభలో ముదిగొండ శివప్రసాద్, సత్యప్రసాద్, శైలజ, సంస్థ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రమణకుమారి, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. తొలుత అన్నమయ్య కీర్తనలు మధురంగా ఆలపించారు.



అన్నదానంలో పాల్గొన్న విజయారెడ్డి

అన్నదానం

ఖైరతాబాద్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): భగవాన్ సత్య సాయిబాబా ఆరాధన సందర్భంగా బుధవారం ఖైరతాబాద్ భారీ గణపతి ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయారెడ్డి పాల్గొని నివాళులర్పించారు. ఉదయం నుంచి రాత్రి వరకు మహా అన్నదానం జరిగింది. ప్రతినిధులు పట్టాభిరామన్ పాల్గొన్నారు.

బస్టాప్‌లో వ్యక్తి మృతదేహం లభ్యం



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

అడ్డగుట్ట, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ బస్టాపులో చనిపోయిన వృద్ధుడి మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. గోపాలపురం పోలీస్ స్టేషన్ ఎస్సై సుబ్బారావు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్, చిలకలగూడ చౌరస్తా పిల్లర్ నెంబరు 1148 వద్ద మంగళవారం గుర్తుతెలియని 55 ఏళ్ల వృద్ధుడు చనిపోయి ఉండగా సమాచారం అందుకున్న గోపాలపురం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. ఈ వ్యక్తి ఆచూకీ తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ట్యాంక్‌బండ్‌పై పెండ్యాల రాఘవరావు విగ్రహం ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న కొండపల్లి నిహారిణి

బర్కత్‌పుర, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సమర యోధుడు మాజీ ఎంపీ పెండ్యాల రాఘవరావు చేసిన సేవలను ప్రభుత్వం గుర్తించి ఆయన కాంస్య విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని రాఘవరావు కుమార్తె ప్రముఖ రచయిత్రి కొండపల్లి నిహారిణి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ రచయితల సంఘం నగర అధ్యక్షుడు కందుకూరు శ్రీరాములు, కార్యదర్శి సంపత్‌కుమార్‌తో కలిసి విలేకరుల సమాశంలో మాట్లాడారు. రాఘవరావు జైలులో ఉండి 1952లో జరిగిన తొలి లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్ ఎంపీగా, పీడీఎఫ్ తరఫున మూడుచోట్ల నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి రెండు స్థానాల్లో విజయం సాధించారని గుర్తు చేశారు. జాతిపిత గాదంధీజీ ఇచ్చిన పిలుపులో భాగంగా హరిజనోద్యమంలో పాల్గొన్నారని, 1987లో చనిపోయేంత వరకు పీడిత ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేశారని ఆమె వివరించారు. రాఘవరావు జీవితమంతా దేశసేవకు అంకితం చేశారని, దేశ తొలి ప్రధాని నెహ్రూ ఆయనను అభినందించారని గుర్తు చేశారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి రాఘవరావు చేసిన సేవలతో కూడిన వినతిపత్రం అందజేస్తామని ఆమె చెప్పారు.

నేటి నుంచి జీహెచ్‌ఎంసీ వేసవి శిక్షణా శిబిరాలు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ వేసవి శిక్షణా శిబిరాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. మే 15 వరకు కొనసాగనున్న శిబిరాల్లో 44 క్రీడల్లో శిక్షణ ఇవ్వనున్నారు. 915 కేంద్రాల్లో శిబిరాలు జరగనున్నాయి. 789 మంది కోచ్‌లు క్రికెట్, హాకీ, కబడ్డీ, స్కేటింగ్, బ్యాడ్మింటన్, టెన్నిస్ తదితర క్రీడల్లో శిక్షణ ఇస్తారు. 6 నుంచి 16 యేళ్ల వయసున్న పిల్లలు శిబిరాల్లో పాల్గొనేందుకు అర్హులు. క్రీడను బట్టి రూ.10 నుంచి రూ.50 ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. ఆసక్తి ఉన్న వారు ఆన్‌లైన్ ద్వారా జీహెచ్‌ఎంసీ వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని బల్దియా వర్గాలు సూచించాయి.

28న ఉప్పల్ శిల్పారామంలో నృత్యోత్సవం

చిక్కడపల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): కూచిపూడి నృత్యగురువుల బృందం సిద్ధ నాట్యకళాసమితి ఆధ్వర్యంలో నాదమ్ శీర్షికతో ఈనెల 28న ఉప్పల్ శిల్పారామంలో నృత్యోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సమితి అధ్యక్ష, కార్యదర్శులు వాణీరమణ, ఆర్. చంద్రశేఖర్ తెలిపారు. కార్యక్రమ పోస్టర్‌ను బుధవారం చిక్కడపల్లిలో ఆవిష్కరించారు.

తొలి స్త్రీ పక్షవాది రాజారామ్మోహన్ రాయ్

చిక్కడపల్లి: తొలి స్త్రీ పక్షవాది రాజారామ్మోహన్ రాయ్ అని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. త్యాగరాయగాన సభ ఆధ్వర్యంలో బుధవారం రాజారామ్మోహన్‌రాయ్ సంస్మరణ సమావేశం గాన సభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ.. రాజారామ్మోహన్‌రాయ్ మహిళల హక్కుల పోరాట యోధుడని అన్నారు. ప్రముఖ జర్నలిస్ట్ శంకరనారాయణ మాట్లాడుతూ.. బ్రహ్మసభ స్థాపించి సోదర భావం సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రచారం చేసి రవీంద్రనాథ్‌ఠాగూర్, స్వామి వివేకానంద వంటి వారికి ఆదర్శ ప్రాయులు అయ్యారని అన్నారు.



ఆర్యవైశ్య బాలికల వసతిగృహాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి టీజీ వెంకటేష్ తదితరులు

విద్య, వైద్యానికి ఆర్యవైశ్య సంఘం ప్రాధాన్యం

● మాజీ మంత్రి టీజీ వెంకటేష్

ముషీరాబాద్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాల్లో విద్య, వైద్యానికి వాసవీ ఆర్యవైశ్య సంఘం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మాజీ మంత్రి టీజీ వెంకటేష్ అన్నారు. బుధవారం ముషీరాబాద్‌లో ఆర్యవైశ్య హాస్టల్ భవన ప్రాంగణంలో వాసవీ ఆర్యవైశ్య హాస్టల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన బాలికల వసతి గృహాన్ని అంతర్జాతీయ వాసవీ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గంజి రాజమౌళి గుప్తా, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తాతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వసతి గృహంలో ఆర్యవైశ్య కులస్థులతో పాటు పేద విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించేందుకు ఉచితంగా వసతి కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వాసవీ ఆర్యవైశ్య ఫెడరేషన్ నాయకులు మల్లికార్జున్, యాదయ్య, మూర్తి, పిల్లి ప్రభాకర్, ముత్యాల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపు ఘంటసాల 'స్వరామృతధార'

చిక్కడపల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఘంటసాల గానవైభవాన్ని మరో యాభై ఏళ్ళు ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నంలో భాగంగా ఈనెల 26న త్యాగరాయగానసభలో ఘంటసాల స్వరామృతధార పేరిట స్వరసామ్రాట్ డా. టి. శరత్‌చంద్ర సంగీత సారథ్యంలో నిర్వహిస్తున్నామని నిర్వాహకురాలు శివరమ్య ధరణి ప్రగడ తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని బుధవారం చిక్కడపల్లిలో ఆవిష్కరించారు.

జగన్ ఏజెంటుగా కేసీఆర్ మాటలు : టీడీపీ

రాంనగర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఏపీలో వైఎస్ ఆర్‌సీపీ గెలుస్తుందని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జగన్ ఏజెంట్‌గా మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని టీడీపీ టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు పి.సాయిబాబా విమర్శించారు. బుధవారం టీడీపీ నగర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపీలో జగన్ చేసిన అరాచకాలు, అక్రమ పాలన వల్ల ఆ రాష్ట్ర ప్రజలు అన్ని రకాలుగా నష్టపోయారని పేర్కొన్నారు. జగన్ చేసే అక్రమ, అప్రజాస్వామ్య పాలనకు కేసీఆర్ మద్దతు పలుకుతూ మరోసారి తన అహంకార ధోరణిని స్పష్టం చేశారని ఎద్దేవా చేశారు. కేసీఆర్, జగన్ రెండు రాష్ట్రాలను దోచుకుని అప్పులపాలు చేశారని ఆరోపించారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటు కూడా గెలుచుకోలేదని జోస్యం చెప్పారు. సమావేశంలో టీడీపీ నగర ప్రధాన కార్యదర్శులు నల్లెల కిషోర్, పలున బాల్‌రాజ్‌గౌడ్, నాయకులు ప్రకాష్, నాగునగేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి రెండురోజులు జైలు శిక్ష



పి.పరుశరామ్

బౌద్ధనగర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి రెండురోజులు జైలుశిక్ష పడిన సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై జ్ఞానేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం మెట్టుగూడకు చెందిన పి.పరుశరామ్ (34) మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించటంతో స్థానిక మహిళలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు పరుశ్‌రామ్‌పై ఈ-పెట్టి కేసును నమోదు చేసి సాక్ష్యాధారాలతో సహా సికింద్రాబాద్ పదిహేనవ స్పెషల్ మెట్రోపాలిటన్ జడ్జి రవిశంకర్ ముందు హాజరు పరిచారు. నిందితుడికి రెండురోజులు జైలుశిక్ష విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారు. కోర్టు ఆదేశాల మేరకు నిందితుడిని చంచల్‌గూడ జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని విద్యార్థిని మృతి

బంజారాహిల్స్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): పరీక్షలు పూర్తయ్యాయి.. సరదాగా చిన్నమ్మ ఇంటికి వెళ్దామని బయలు దేరిన కొద్దిసేపటికే మృత్యువు కబళించింది. రెహ్మత్‌నగర్‌లో నివాసముండే గురువయ్య కొబ్బరికాయల వ్యాపారి. అతడికి ఇద్దరు పిల్లలు. కాగా పెద్ద అమ్మాయి శిరీష (15) కృష్ణానగర్‌లోని సాయిరాం పాఠశాలలో తొమ్మిదో తరగతి పూర్తిచేసుకొని పదో తరగతికి వెళ్లింది. శిరీష చిన్నమ్మ కల్యాణి ఫిలింనగర్‌లో నివాసముంటోంది. పరీక్షలు పూర్తవ్వడంతో శిరీష చిన్నమ్మ అయిన కల్యాణి ఇంటికి వెళ్లడానికి నిర్ణయించుకుంది. కల్యాణి కుమారుడికి ఫోన్ చేసి తనను తీసుకెళ్లాల్సిందిగా కోరింది. మైనర్ అయిన కల్యాణి కుమారుడు తన తండ్రి ద్విచక్రవాహనం తీసుకొని రెహ్మత్‌నగర్‌కు వచ్చాడు. శిరీషను వాహనంపై ఎక్కించుకొని యూసుఫ్‌గూడ మెట్రో స్టేషన్ దాటాక మెట్రో పిల్లర్ నంబరు 1539 వద్ద ఆర్టీసీ బస్సును దాటే క్రమంలో మరో ద్విచక్రవాహనాన్ని తప్పిస్తూ బస్సు వెనుక భాగంలో వాహనం బలంగా తగిలి వాహనం కింద పడిపోయింది. దీంతో శిరీష తలకు తీవ్ర గాయం కావడంతో రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు 108కు, 100కు సమాచారం ఇచ్చారు. 108 సిబ్బంది అక్కడికి చేరుకొని ఆమెను పరీక్షించి మృతిచెందినట్టు నిర్ధారించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మైనర్ వాహనం నడపడంతో మోటారు వాహన చట్టం కింద కేసు నమోదు చేయనున్నట్టు జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బస్టాప్‌లో వ్యక్తి మృతదేహం లభ్యం



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

అడ్డగుట్ట, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ బస్టాపులో చనిపోయి ఉన్న వృద్ధుడి మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. గోపాలపురం పోలీస్ స్టేషన్ ఎస్సై సుబ్బారావు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్, చిలకలగూడ చౌరస్తా పిల్లర్ నెంబరు 1148 వద్ద మంగళవారం గుర్తుతెలియని 55 ఏళ్ల వృద్ధుడు చనిపోయి ఉండగా సమాచారం అందుకున్న గోపాలపురం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. ఈ వ్యక్తి ఆచూకీ తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



అమీర్‌పేట నుంచి దానం నాగేందర్ నామినేషన్‌కు భారీగా తరలివెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు



ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్ నామినేషన్‌కు వెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు



ఎర్రగడ్డ నుంచి దానం నాగేందర్ నామినేషన్‌కు తరలి వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

దానం నామినేషన్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

అమీర్‌పేట, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ నామినేషన్‌కు సనత్‌నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి కోట నీలిమ ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుమారు 800 మంది నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.
ఖైరతాబాద్: ఖైరతాబాద్ మహంకాళి దేవాలయం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ నామినేషన్‌కు బుధవారం టీపీసీసీ కార్యదర్శి మధుకర్‌యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున ర్యాలీ వెళ్లారు. నాయకులు అశోక్, మనోజ్ జైస్వాల్, సురేష్, రాజేందర్, కమ్మరి వెంకట్, రాజ్‌కిరణ్, రామ్మోహన్ పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకుడు మహేందర్ బాబు ఆధ్వర్యంలో ఖైరతాబాద్ నుంచి సికింద్రాబాద్ వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు.
ఎర్రగడ్డ: సికింద్రాబాద్ పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని ఆ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి, ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షుడు దూడల రవి గౌడ్ అన్నారు. ఎర్రగడ్డ నుంచి దానం నాగేందర్ నామినేషన్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ మొహసిన్ ఖురేషి, ఎర్ర కృష్ణ కుమార్, చిన్న, లహరి గాంధీ, దూడల మధుగౌడ్, రమేష్ నాయక్, నరేందర్, యాకమ్మ, దీపక్, వెంకటేష్, కాజా పాల్గొన్నారు.
సనత్‌నగర్: సనత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు నరేష్ ఆధ్వర్యంలో దానం నాగేందర్ నామినేషన్‌కు మద్దతుగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఇమ్రాన్, సీనియర్ నాయకులు ఇవాన్, అజ్జుర షాబాజ్, వేణుగౌడ్, బషీర్, శ్రీకాంత్, సబిత, సోఫియ, లక్ష్మి, అద్దు, హమీద్ పాల్గొన్నారు.
బోరబండ: బోరబండ నుంచి మాజీ మేయర్, కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు దానం నాగేందర్ నామినేషన్‌కు ర్యాలీగా తరలి వెళ్లారు. సికిందరాబాదులో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని బాబా ఫసియుద్దీన్ ధీమా వ్యక్తం చేశారు.



దానం నాగేందర్ నామినేషన్‌కు తరలివెళ్తున్న కాంగ్రెస్ నాయకులు భవానీశంకర్, అద్దు, ఎలిషా, అతిక్, షఫీ
- బంజారాహిల్స్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి)



సనత్‌నగర్ నుంచి దానం నామినేషన్‌కు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు



బోరబండ నుంచి దానం నాగేందర్ నామినేషన్‌కు తరలి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు



దానం నాగేందర్ నామినేషన్ సందర్భంగా రోడ్ షోలో పాల్గొన్న రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, కార్యకర్తలు
- యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి)



సీతాఫల్‌మండిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

దానం నాగేందర్‌ను గెలిపించాలని ప్రచారం

బౌద్ధనగర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌ను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు బుధవారం సీతాఫల్‌మండిలో ఎన్నికల ప్రచారను నిర్వహించారు. సికింద్రాబాద్ ఏ, బీ బ్లాక్ అధ్యక్షులు జగదీశ్వరరావు (జగ్గు), సురేష్‌లాల్ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటువేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని స్థానిక ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే సికింద్రాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం దానం నాగేందర్ నామినేషన్ ర్యాలీకి మహంకాళీ దేవాలయంకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రత్నకుమారి, నాయకులు హర్షద్, జహంగీర్, యాదగిరి, కరీం, నవాబ్, హరీష్, పాల్, ప్రవీణ్‌లాల్ పాల్గొన్నారు.



ఈటల సమక్షంలో బీజేపీలో తన అనుచరులతో చేరుతున్న జగదీష్‌యాదవ్



ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ ఉరపల్లి శ్రవణ్ తదితరులు

బీజేపీలో జోరుగా చేరికలు

మల్కాజిగిరి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా మల్కాజిగిరి కార్పొరేటర్ ఉరపల్లి శ్రవణ్, సీనియర్ నాయకులు రాంబాబు ఆధ్వర్యంలో గీతానగర్‌లో బుధవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, వెంకటేష్ గౌడ్, జస్వంత్, సత్యనారాయణ, సీమా శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

మల్కాజిగిరి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఘర్‌వాపసీలో భాగంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు కార్పొరేటర్ గున్నాల సునీతా యాదవ్ ఆధ్వర్యంలో ఈటల రాజేందర్ సమక్షంలో తిరిగి బీజేపీలో చేరారు. వారికి ఈటల రాజేందర్ పార్టీ కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. మౌలాలి డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు పూలపల్లి జగదీష్‌యాదవ్ గతంలో బీఆర్ఎస్‌లో తన అనుచరులతో కలిసి చేరారు. కాగా బీఆర్ఎస్‌లో వారి సిద్ధాంతాలు నచ్చక మాతృసంస్థలోకి ఘర్‌వాపసీ పిలుపులో భాగంగా బుధవారం బీజేపీలోకి వచ్చారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు భానుప్రకాష్, చంద్రశేఖర్ యాదవ్, డిఎన్ వెంకటేష్, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సాయిబాబా పాల్గొన్నారు.
రామంతాపూర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శాగ రవీందర్ బుధవారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌కు ఆయనకు కాషాయ కండువాతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు బాలచందర్, బుర్రా రాజేశ్వర్, డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావు, జగదీష్, జగన్ యాదవ్, రేవు నర్సింహ్మా, బీరప్ప, కుమార స్వామి, బాలకృష్ణ, వెంపటి శ్రీనివాస్, సురేష్, ఉపేందర్, నాగేష్, ఆనంద్, లింగం, స్వర్ణ షిండే తదితరులు పాల్గొన్నారు.



శాగ రవికి కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్



ఉస్మానియా తక్ష్ 2024 ఉత్సవాలలో భాగంగా 2కె వాక్ కార్యక్రమాన్ని బుధవారం ఓయూ వీసీ డా. రవీందర్ ఓయూ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు, ఓయూ ఉద్యోగులు ఓయూ ఇంజనీరింగ్ కాలేజీ నుంచి ఆర్ట్స్ కాలేజీ వరకు 2కె వాక్ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. పి.లక్ష్మీనారాయణ, యూజీసీ డీన్ ప్రొ. జి. మల్లేషం, ఓఎస్డీ రెడ్యానాయక్, ప్రొ.రాజేంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

నీటి లీకేజీలపై దృష్టి సారించరూ

● పలు ప్రాంతాల్లో వృథాగా పోతున్న నీరు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్24 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు ప్రాంతాల్లో తాగునీరు వృథాగా పోతుంది. ప్రధానంగా తాగునీటి సరఫరా చేసే పైపులైన్లు వివిధ ప్రాంతాల్లో లీకేజీలయ్యాయి. నీటి సరఫరా సమయంలో నీరంతా రోడ్లపై ప్రవహిస్తోంది. లీకేజీలతో నీరంతా వృథాగా పోవడంతో పాటు వీధులన్నీ చిత్తడిగా మారుతున్నాయని స్థానికులు ఫిర్యాదులు చేసినా క్షేత్రస్థాయి సిబ్బంది, అధికారులు పట్టించుకోవడంలేదనే ఆరోపణలున్నాయి. ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చేంతవరకు కూడా కదలడంలేదని, కొందరు సిబ్బంది నీటి లీకేజీ అవుతున్న విషయం తెలిసినా మిన్నకుంటున్నట్లు తెలిసింది.

రామంతాపూర్‌లోని శ్రీనివాస్‌పురం కాలనీలోని ఓ వీధిలో నెలరోజులుగా నీరు వృథాగా పోతుంది. నీటి సరఫరా చేసిన సందర్భంలో నీళ్లపోతున్నాయి. ఈ విషయంపై ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడంలేదని స్థానికులు తెలిపారు. కాలనీలకు నీటి సరఫరా చేసే సమయంలో తప్పనిసరిగా స్థానిక లైన్‌మేన్ కానీ, మేనేజర్, డీజీఎం, జీఎంలు పర్యవేక్షణ చేయాలని వాటర్‌బోర్డు ఎండీ స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఆయా కాలనీలలో నీటి సరఫరాను పరిశీలిస్తూ తాగునీటిలో క్లోరిన్ శాతాన్ని గుర్తించాలని ఆదేశాలిచ్చినా క్షేత్రస్థాయిలో సిబ్బంది ఎవ్వరూ తిరగడంలేదని స్పష్టమవుతోంది. వందల కిలోమీటర్ల దూరం నుంచి తీసుకొస్తున్న నీరు లీకేజీలతో పెద్ద ఎత్తున వృథాగా పోతున్నది. వేసవిలో ప్రతి నీటిబొట్టును ఓ వైపు ఒడిసిపడుతుంటే క్షేత్రస్థాయిలో సిబ్బంది పర్యవేక్షణా లోపంతో రోజుల తరబడి లీకేజీ అవుతుందని, తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



రామంతాపూర్‌లో రోడ్డుపై వృథాగా పారుతున్న నీరు

వివిధ ప్రాంతాల్లో పైపులైన్ లీకేజీలు ఇలా..

- ఉప్పల్‌లోని పారిశ్రామికవాడలో కూడా కంపెనీలకు సరఫరా చేసే నీరు నడిరోడ్డుపైనే వృథాగా పోతున్నది.
- కాకతీయ నగర కాలనీలో ఓ లేడిస్ సెలూన్ షాప్ పక్కన తాగునీటి పైపు లైన్ వాల్వు లీకవుతోంది. నీరంతా వృథాగా పోతున్నది.
- ఉప్పల్ పరిధిలోని జెన్‌ప్యాక్ రోడ్డులోని వెలుగు గుట్ట ట్యాంక్‌కు వెళ్ళే పైపు లైన్ లీకవుతోంది. 20 రోజులుగా నీరు లీకేజీ అవుతున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు అంటున్నారు.



వాల్మీకి నగర్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్లను కలుస్తూ సంక్షేమ కరపత్రాలను అందజేస్తున్న అభ్యర్థి జి.నివేదిత

ఓటు వేసేముందు ఆలోచించి వేయండి

● బీఆర్ఎస్ అభ్యర్థి జి.నివేదిత

మారేడుపల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులందరూ ఓటు వేసే ముందు ఒకసారి ఆలోచించి వేయాలని కంటోన్మెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత విజ్ఞప్తి చేశారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కంటోన్మెంట్ బోర్డు 5వ వార్డు పరిధిలోని వాల్మీకినగర్, మహాత్మాగాంధీ నగర్, దుర్గయ్య గార్డెన్, ఓల్డ్ సంజీవయ్యనగర్, వీకర్ సెక్షన్, సెకండ్ లక్ష్మీనగర్‌లలో పాదయాత్ర నిర్వహించి ఓటర్లను కలుస్తూ.... పెద్ద సంఖ్యలో మహిళా ఓటర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి.నివేదిత మాట్లాడుతూ దివంగత మాజీ ఎమ్మెల్యే జి.సాయన్న కంటోన్మెంట్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పెద్దాల నరసింహ యాదవ్, శారద, వార్డు టీఆర్ఎస్ ప్రెసిడెంట్ కిరణ్, రావులసతీష్, పెంట శ్రీహరి, రవి, సత్యనారాయణ, గురునాథ్, శ్రీను పలువురు పాల్గొన్నారు.



పద్మారావును గెలిపించాలని ఇంటింటికీ కరపత్రాల పంపిణీ

పద్మారావును భారీ మెజారిటీతో గెలిపించండి

చిలకలగూడ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్, పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావును భారీ మెజారిటీతో గెలిపించాలని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత ఇంటింటికీ తిరిగి ప్రచారంచేసి కరపత్రాలు పంపిణీ చేశారు. బుధవారం పద్మారావుగౌడ్‌తో కలిసి అడ్డగుట్ట డివిజన్ పాదయాత్రలో అమె పాల్గొన్నారు.



ర్యాలీగా వెళుతున్న ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తదితరులు

నామినేషన్‌కు తరలిన కంటోన్మెంట్ బీఆర్ఎస్ శ్రేణులు

తిరుమలగిరి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మల్కాజ్‌గిరి పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి బుధవారం తన నామినేషన్ దాఖలు చేశారు. బొల్లారం నుంచి కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, కంటోన్మెంట్ బోర్డ్ మాజీ సభ్యులు పెద్ద ఎత్తున మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నామినేషన్ దాఖలులో పాల్గొనడానికి భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. నామినేషన్ దాఖలులో పాల్గొనడానికి వెళ్ళిన వారిలో మాజీ బోర్డ్ సభ్యులు పాండుయాదవ్, ప్యారసాని శ్యామ్‌కుమార్, లోక్‌నాథ్, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, బోయిన్‌పల్లి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ ఆకుల హరి పాల్గొన్నారు.

నేడు సనత్‌నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

సికింద్రాబాద్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఈనెల 25వ తేదీన జరగనుంది. సికింద్రాబాద్ ఎస్‌విఐటీ ఆడిటోరియంలో మాజీ మంత్రి, సనత్‌నగర్ శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావుగౌడ్ హాజరవుతారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి అనుసరించవలసిన వ్యూహం, ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉధృతం చేయవలసిన ఆవశ్యకత, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గ్యారంటీల అమలులో వైఫల్యం చెందడం, కేంద్రంలోని బీజేపీ గడచిన పదేళ్ల కాలంలో చెందిన వైఫల్యాలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించనున్నారు.